188) దేసాళం / తోడి

ప|| అక్కటా నే నిర్మలుడనయ్యే దిక నెన్నడో । చక్క నన్ను దిద్దుకోవే సర్వేశ్వరా ||

చ|| నేనే మంచివాడనైతే నిండుకోదా జ్ఞానము । కానీలే యింకా నేమేమిగడమోకాక ।
ఆనుక సుకృతినైతే నలవడదా విరక్తి । కానరానితప్పు లెన్నగలవోకాక ||

చ|| నామనసే చక్కనైతే నాకు బ్రత్యక్షము గావా । చేముంచి నేరమేమి సేసితినోకాక ।
ఆముక మోక్షాధికారి నైతే నెదురుగా రాదా । కామితారాలు భోగించ గలుగబోలుగాక ||

చ|| ఔరే నామేను పవిత్రమైతేసేవ గొనవా । యేలాగున్నదో నీచిత్త మెఱగగాక ।
యీలీల శ్రీవేంకటేశ యెదుటనే వున్నాడవు । యేలుకొని చేపట్టి యీడేర్చవుగాక ||